
ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

# ఇద్దరి మధ్య

శైలకుమార్



భార్య దగ్గర
లభించని
ఆనందం
మరొకరి దగ్గర
లభిస్తుందా?

అసంతృప్తి నరకం.
సంతృప్తి స్వర్గం.
ఆ రెంటికీ నిలయం –
మనిషి అంతరంగం.

"ఫైన్" ఆనందంగా అని చేతిలోని కాగితాలు టేబుల్ మీద పడేసి, తృప్తిగా వెనక్కి వాలాడు యాచేంద్ర. తన మనసులోని భావాన్ని సరిగ్గా తను అనుకున్నట్టే ఆ రచయిత రాయగలిగినందుకు ఆనందం నిండిపోయింది అతని మనసంతా.

ఆ క్షణంలోనే ఆ గదిలోకి వచ్చింది మహిమ. అతను తనను చూసే ఆ మాట అన్నాడనుకుంది ఆమె. గర్వంతో పెద్దవయ్యాయి కళ్ళు. విరిసీవిరియని చిరునవ్వు అలంకారమైంది ఆమె పెదవులకు.

అప్పుడు సమయం రాత్రి పదకొండు. నగరం క్రమక్రమంగా నిశ్శబ్దంలోకి జారుకుంటోంది. చీకటి దుప్పటికి నక్షత్రాలు కుట్టినట్లు వుంది ఆకాశం. వెన్నెల స్నేహం వల్ల చల్లబడి మనుషులను వేడెక్కిస్తోంది గాలి.

ఆ గదిలో వున్న మహిమకు, యాచేంద్రకు అదేమీ తెలీవు. అసలు ఆ గదే ఓ ప్రత్యేక

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

ప్రపంచంలా వుంది. ఆకాశాన్ని కత్తిరించి అక్కడ వుంచినంత విశాలం, హిమాలయాలు అక్కడే ఘనీభవించినంత చల్లదనం–మేఘాలతో అల్లినంత మెత్తని కార్పెట్, సముద్రపు పాయను సీసాలో బంధించారా అన్నట్లున్న అక్వేరియం, గంభీరతను సంతరించుకున్న నిశ్శబ్దం, విదేశీ పరిమళం నిండీ మత్తుగా జోగుతున్న గాలి. ఆ గది, ఆ ఇల్లు చూస్తే లక్ష్మి ఇక్కడ తాండవిస్తూ వుండగా నేను ఆ వైకుంఠంలో ఎందుకు అనుకుంటాడు మహావిష్ణువు.

"ఏమిటి ఫైన్ అంటున్నారు" మత్తుగా అంటూ యాచేంద్ర ప్రక్కన అతన్ని ఆనుకుంటూ కూర్చుంది మహిమ.

"ఊ" అంటూ ఆమెకేసి తిరిగాడు యాచేంద్ర తనను కమ్మేసిన పరిమళంలో ఉక్కిరిబిక్కిరి అవుతూ. ఆమెను చూశాక తెలిసింది అది ఆమె శరీరాన్ని తాకి రెట్టింపైన గంధపు సువాసన అని.

"అప్పడే స్నానం అయిపోయిందా" అడిగాడు నవ్వుతూ.

"నువ్వు వెయిట్ చేస్తూ వుంటావని" మత్తుగా నవ్వుతూ అంది కొంటెగా.

"ఓ.కె. స్క్రిప్టు చూడు రేపటి సీను ఏమిటంటే" వివరించబోయాడు యాచేంద్ర.

"ఇంద్రా" విసుగునిండిన స్వరంతో అంది. ఆమె కంఠస్వరంలో విసుగు కూడా అందాన్ని, సౌకుమార్యాన్ని ఆపాదించుకుంది.

"ఏమిటి హిమా" అడిగాడు.

"ఎప్పడూ డైలాగులు, సీన్లు, స్టార్టు, కట్ ఇదేనా" చనువుగా అతని భుజంమీదికి ఒరుగుతూ అంది మహిమ. నగ్నంగా, నాజూకుగా, సున్నితంగా వున్న భుజం మెత్తగా అతని భుజాన్ని తాకింది. శిరోజ పరివేష్టితమైన పరిమళం అతని నాసికకు సోకింది.

ఆమె కళ్ళలోకి చూశాడు యాచేంద్ర. మాట్లాడే కళ్ళు, మౌనానికి భాష్యాలు చెప్పే కళ్ళు, నిశ్వర హస్యాలు విప్పే కళ్ళు, వేటాడే కళ్ళు, మనసుతో ఆటాడే కళ్ళు, నిశ్శబ్దాన్ని తాకి మత్తెక్కిన ఏకాంతం నిండిన ఆ కళ్ళు ఏం కోరుతున్నాయో అతనికి అర్థంకాకపోలేదు.

ఆపాదమస్తకం చూశాడామెను యాచేంద్ర.

అద్భుతం, అద్వితీయం ఆమె అందం. తేనెలో ముంచి బంగారుపొడిని అద్దిన శరీరచ్ఛాయ. ఆల్చిప్పలు ఆమె కళ్ళను చూసి సిగ్గుపడితే, ఆ సిగ్గు ఆమె బుగ్గలలోకి పాకి ఎర్రనై సౌకుమార్యాన్ని సంపాదించుకుంది. అతను ముక్కుతిమ్మన అయివుంటే ఆ నాసికను చూసి ఓ నాసికోపాఖ్యానం రాసివుండేవాడు. నునుపైన భుజాలు తాజ్‌మహల్‌ను తలపిస్తే–చూపు నిలవక క్రిందికి జారి మేరుపర్వతాల తాకిడికి చెదిరింది. ఒకేచోట రెండు మేరుపర్వతాల్ని చూసే భాగ్యం కలిగించగలిగేది ఆమె మాత్రమే. నిమ్మపండురంగు టూపీస్ నైటీతో ఓవర్‌కోటు తీసేసి కూర్చోవటంవల్ల అందాలన్నీ దాగీ దాగకుండా వున్నాయి. ప్రత్యూషవేళ మంచుకప్పిన నీలగిరిలా వుంది మహిమ. అస్పష్టంగా శిఖరాలు, లోయలు.

పద్దెనిమిది ఆమె వయస్సు. రెండేళ్ళ క్రితం ఓ గుడిముందు పూలమ్ముకుంటున్న ఆమె యాచేంద్ర ద్వారా సినీరంగానికి పరిచయం అయింది. అతి తక్కువకాలంలోనే ఆమె అందరికీ కలలరాణి అయింది. అందరికంటే ఎక్కువ పారితోషికం తీసుకునే స్థాయికి అమాంతం ఎదిగిపోయింది.

యాచేంద్రకు ముప్పయిఅయిదు. దర్శకుడిగా అతను తీసిన సినిమాలన్నీ విజయవంతం అయ్యాయి. కళను వ్యాపారాన్ని ముడేసి వెండితెరమీద వెన్నెల కురిపించి, ప్రేక్షకులని సమ్మోహపరచడంలో యాచేంద్ర అందెవేసిన చెయ్యి.

"మహిమా టైం ఎంతయిందో తెలుసా" బరువుగా అడిగాడు యాచేంద్ర.

"తెలీదు. నువ్వు ప్రక్కనుంటే కాలాన్ని, ప్రపంచాన్ని మరచిపోతాను నేను" ఆరాధనగా అంది అతని మెడచుట్టూ చేతులు పోనిస్తూ, ఒడిలోకి మరింత ఒరుగుతూ.

"హిమా చెప్పేది వింటావా" ఆమె చేతులు ప్రక్కకు తొలగిస్తూ అన్నాడు యాచేంద్ర.

"వింటాను. కాని ఆ సీన్లు, డైలాగులు తప్ప" ముద్దుగా మొండిగా అంది.

సిగరెట్ తీసి పెదవుల మధ్య పెట్టుకున్నాడు యాచేంద్ర. తన దగ్గర వున్న లైటర్‌తో వెలిగించింది మహిమ. మ్యూజికల్ లైటర్ కావడంవల్ల కొన్ని క్షణాలపాటు కమ్మని సంగీతం నిండిపోయింది ఆ గదంతా.

"మహిమా వృత్తిపట్ల అంకితభావం లేకపోతే ఏకాగ్రత చెదిరిపోతుంది" బరువుగా అన్నాడు పొగవదులుతూ.

"అవును ఏకాగ్రత చెదిరిపోకుండా వుండాలి అంటే శ్రమ తాలూకు టెన్షన్ నుంచి రిలాక్స్ అవ్వాలి" కొంటెగా అంది.

"కాదనను అందుకే రేపటి సీన్ నువ్వొక్కసారి చదివేస్తే వెళ్ళిపోతాను"

"వెళ్ళిపోవటం కోసమా వచ్చారు" బాధగా అంది.


"వచ్చింతర్వాత వెళ్ళక తప్పదుగదా"

"నన్నిలా ఒంటరిగా వదిలేశా" రెండు చేతులు చాచి ఎగను ముందుకు జరుపుతూ నిరాశగా అంది.

"అక్కడ నా భార్య ఒంటరిగా వుంటుంది" పైకి లేస్తూ అన్నాడు.

విషాదంగా చూసింది అతనికేసి. అదే ఎప్పడూ ఆమెకు ఆశ్చర్యం. ఆమె కావాలనుకుంటే కోటీశ్వరులు, అందగాళ్ళు ఆమె వాకిలిముందు పడిగాపులు పడతారు. ఒక్కరాత్రి ఆమె అంగీకరిస్తే లక్షలు ఖర్చుపెడతారు. యాచేంద్ర పట్ల ఆమెకు కృతజ్ఞత. పావలా పూలు అమ్ముకునే స్థాయి నుంచి పాతికకోట్ల ఆస్థికి తాను వారసురాలు కావడానికి కారణం అతను. అందుకే అతన్ని కోరుకుంటోంది ఆమె శారీరకంగానే కాదు మానసికంగా కూడా. అతని సామీప్యంలో మనసు పాత్రనిండా ఆనందామృతం నిండిపోతుంది.

కాని అతను అందీ అందకుండానే వున్నాడు.



అతి సమీపంలోనే వుంటున్నా అద్దంలోని ఆకారంలా ఏ అనుభూతి ఇవ్వలేకపోతున్నాడు.

"ఇంద్రా నేనూ ... ... భార్యలానే" అనలేక అనకుండా వుండలేక మనసుగొంతు నులమలేక విస్సిగ్గు తలుపును నిలువునా తెరవలేక గాద్గద్యంగా అంది మహిమ.

ఆమె దగ్గరికి నడిచాడు యాచేంద్ర. దీపావళి దివ్వెల్లాంటి ఆమె కళ్ళల్లోకి చూశాడు.

నిస్పందేహంగా గుచ్చుకున్న ఆమె చూపులకు శరీరం విచ్చుకుంటుంది. కోరిక రెచ్చిపోతుంది ఎవరికైనా.

భూకంపానికి ముందు భూమి అడుగుపొరల్లో ఏర్పడిన కదలిక అతనిలో.

"హిమా ఏమిటీ వెర్రి. భార్య వేరు. భార్యలాగ అనడం వేరు" ఆప్యాయంగా ఆమె తలనిమిరాడు.

"స్క్రిప్ట్ చదువుకో" అని కదలబోయాడు.

తీగ ఆధారాన్ని అల్లుకున్నట్టు అతని చేయిపట్టుకుంది మహిమ.

"ఈ ఇండస్ట్రీలో నన్ను కోరుకోని మగవాడంటూ ఎవ్వరూ లేరు. నువ్వు తప్ప. నీకు కోరికే లేదా లేక నేనే కోరుకున్నాననా" గాద్గద్యంగా అడిగింది మహిమ.

ఏంచెప్పాలో, మనసునెలా విప్పాలో అర్థంకావడం

## ఈ డైలాగ్ విన్నారా?

దొర : (రావుగోపాలరావు): మనూరికి ఫ్యాక్టరీ వచ్చిందంటే సింతసెట్టుకి ఎన్నాకులు వున్నాయో అన్ని లచ్చలు కురుస్తాయి. నీ బిడ్డ కొండంత సదువులు సదివి అమెరికా ఎల్లిపోతాడు. మీ ఫాదరుకి సాలుకి పదేల డాల్టాలు అంపిస్తాడు.

పాల్: (సారథి) డాడీ! డాలర్స్ అనాలి డాల్డాలు కాదు.

దొర : డాలరంటే తేలిపోతాద్దిరా! డాల్డా అంటే మాటకు బరువుంటుంది.

– మనవూరి పాండవుల్లోంచి

లేదు అతనికి. కాదనలేదు, ఔనని అంగీకరించలేదు.

"కోరిక లేక కాదు హిమా కానీ నేను కోరుకునేది నా భార్య అమ్ములును."

"ఆమె ... ఆమె ... నాకన్నా అందంగా వుంటుందా" తనలో తాను కుచించుకుపోయి అడగలేక అడిగింది మహిమ.

"ఔననుకుంటా"

ఆ తరువాత యాచేంద్ర అక్కడ లేదు.

ఒంటరిగా మిగిలి, శూన్యంగా రగిలి, తిరస్కారంవల్ల కోపం శోకమై సోఫాలో వాలిపోయింది మహిమ.

** ** **

ఆ ఇంటి ఆవరణలోకి అడుగుపెట్టిన మరుక్షణం చాలా ఆనందంగా ఫీలయింది మహిమ. చాలా విశాలమైన ఆవరణ మధ్య కుటీరంలా డిజైన్ చేయబడిన చిన్న ఇల్లు. చుట్టూ పూలతోట. అందమైన లాన్.

తన భవంతికి ఆ ఇంటికి మధ్య భేదం కొట్ట వచ్చినట్లు తెలుస్తోంది. ఆ తోట చూస్తూనే మనసునిండా తెలియని ప్రశాంతత. తన ఇంట్లో ధనం తాలూకు గర్వం కనిపిస్తోంది. అక్కడ ఆత్మీయతానురాగం ఏదో వినిపిస్తోంది.


మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు.

నవ్యత నాణ్యతల ప్రతిరూపం... Hello సీలింగ్ ఫ్యాన్స్

5 సం. గ్యారంటీ



డబుల్ బాల్ బేరింగ్స్

సంప్రదించండి:

ప్రతి పట్టణములోను అన్ని ప్రముఖ షాపులలో లభించును

SGMA

Sri Ganesh Marketing Associates

1-8-539,2nd Floor, Post Office Lane, Chikkadpally, Hyderabad-20.Ph.7663441,76063452

"మీరు ఆర్టిస్టు మహిమ కదూ"

పలకరింపుకు తేరుకుని తలెత్తింది మహిమ. ఎదురుగా ఓ స్త్రీ నిలుచుని వుంది.

"అవును" అంది అప్రయత్నంగా మహిమ.

"రండి" ఇంట్లోకి దారితీస్తూ పిలిచింది ఆమె.

"యాచేంద్ర స్టూడియోకి వెళ్ళారు" చెప్పింది ఆమె మహిమను కూర్చోమని సోఫా చూపిస్తూ.

"నేను వారి శ్రీమతిని చూడాలని వచ్చాను" ఇంటిని పరిశీలనగా చూస్తూ అంది మహిమ.

"ఔనా, చెప్పండి" ఆమె ఎదురుగా కూర్చుంటూ కొంగుతో చేయి తుడుచుకుని అంది ఆమె.

"అమ్ములు అంటే"

"నేనే" ప్రశాంతంగా నవ్వి అంది.

ఆశ్చర్యాన్ని పైకి కనపడనీయకుండా ఆమెను ఎగాదిగా చూసింది మహిమ.

చాలా సాదాసీదాగా వుంది ఆమె. మామూలు నూలుచీర కట్టుకుంది. చామనఛాయ. లావు, సన్నము కాని శరీరం. శరీరానికి తగ్గ ఎత్తు. ముఖంలో అలసట. ఇద్దరు పిల్లలతల్లి కావటం వల్ల కాస్త పెరిగిన పొట్ట. నడుం దగ్గర అనుభవం తాలూకు మడతలు.

ఏ ప్రత్యేకత లేదు ఆమెలో. మహిమతో పోలిస్తే ఆమె ఏ మాత్రం అందగత్తె కాదు. ఈమెకోసమా యాచేంద్ర తనను కాదనుకుంటున్నది అనుకుంది మనసులో మహిమ.

పనిమనిషి ఇద్దరికీ కాఫీలు అందించింది.

"చెప్పండి" తిరిగి అంది అమ్ములు నవ్వుతూ. ఆ నవ్వులో ఏదో ప్రశాంతత.

"దీపావళి రోజు వర్షం కుండపోతగా వస్తే బావుణ్ణు!"
అన్నాడు కుటుంబరావు
"ఎందుకండీ అలా కోరుకుంటారు?"
అనడిగింది సతీమణి సందేహంగా.
"హి..హి... టపాకాయల ఖర్చు తప్పుతుందిగా" చెప్పాడ తను.

— లక్కరాజు ప్రపుల్లచంద్ర

"రాత్రి యాచేంద్ర లేటుగా వచ్చారుకదూ" అంది మహిమ.

ఆమె అడుగుతోందో చెబుతోందో అర్థంకానట్లు చూసింది అమ్ములు.

"పని వుంటే దాదావు ప్రతిరాత్రీ ఆయన ఆలస్యం గానే వస్తారు" ఆ విషయం తనకు కొత్తకాదన్నట్టు చెప్పింది అమ్ములు.

"కావచ్చు. కాని రాత్రి యాచేంద్ర ఎక్కడ వున్నాడో మీకు తెలుసా" ఓరగా చూస్తూ అడిగింది మహిమ.

"తెలుసు"

క్షణంపాటు కలవరపడింది మహిమ. అంత మహానటి అయివుండీ ఆ కలవరపాటును దాచుకోలేకపోయింది.

"అర్థరాత్రి వరకు ఆయన నా ఇంట్లో వున్న విషయం మీకు తెలుసా" నమ్మలేక అడిగింది ఆశ్చర్యంగా మహిమ.

"తెలుసు" ప్రశాంతంగా చల్లగా చెప్పింది అమ్ములు.

"ఏం జరిగిందో కూడా తెలుసా"

"ఊ" అంది అమ్ములు చిన్నగా నవ్వి. అంతా తనకు స్పష్టంగా తెలుసు అన్న అర్థంలో.

ఆ క్షణం అక్కడనుండీ మాయమవగలిగితే ఎంత బావుండు అనుకుంది మహిమ. తలఎత్తి అమ్ములు మొహంలోకి చూడటానికి చాలా కష్టం అనిపించింది ఆమెకు. శిక్ష వేయబోయిన వ్యక్తే శిక్షింపబడిన పరిస్థితి.

"ఏ విషయమైనా సరే ఆయన నాకు చెబుతారు. మా ఇద్దరిమధ్యా ఏ రహస్యాలు లేవు" అంతరంగ వివరణ ఇస్తున్నట్టు మెల్లగా చెప్పింది అమ్ములు.

భర్తపట్ల ఆమెకు వున్న నమ్మకానికి ఆశ్చర్యం వేసింది మహిమకు. ఆనందమూ కలిగింది. ఎంతటి అవగాహన అనుకుంది.

"నిజంగానా" ఆశ్చర్యంగానే అడిగింది మహిమ.

"ఊ. ఆయన ఇంతవరకు నాతో అబద్ధం చెప్పలేదంటే మీరు నమ్మకపోవచ్చు"

"మీకు జలసీగా లేదా" చాలాసేపటి తర్వాత అడిగింది మహిమ.

"ఎందుకు" నిజాయితీ అమ్ములు కంఠంలో.

"మరో స్త్రీ యాచేంద్రను కోరుకున్నందుకు"

హాయిగా నవ్వింది అమ్ములు. నీవు చాలా అమాయకురాలివి అన్నట్లు నవ్వింది.

"యాచేంద్రలాంటి వ్యక్తిని ఏ స్త్రీ అయినా కోరుకుంటుంది మహిమా"

తెల్లబోయింది మహిమ.

"కాని యాచేంద్ర కోరుకుంటాడని నేను అనుకోను" తిరిగి అంది అమ్ములు ఎంతో నమ్మకంగా, దృఢంగా.

"ఎందుకని"

"ఆయనకు నేనంటే వున్న అభిమానం, ప్రేమ"


"ఒకవేళ ఏదో ఓ బలహీనక్షణంలో కోరుకుంటే"

"ఆ విషయం కూడా నాతో చెప్పేంత నిజాయితీ అతనిలో వుంది"

"నేనడిగింది నిజాయితీ గురించి కాదు. మీరేం చేస్తారు అని" సరిగ్గా దొరికావు అన్నట్లు అడిగింది మహిమ.

"ఏమో. అలాంటి స్థితి నాకు రాదు అని నా నమ్మకం. కొన్ని పరిస్థితుల్లో మనం ఎలా ప్రవర్తిస్తాం అని ఊహించుకోవడం కష్టం. ఆ పరిస్థితి నిజంగా ఎదురైతే తప్ప" నిట్టూరుస్తూ చెప్పింది అమ్ములు.

భర్త పట్ల, భర్త ప్రేమపట్ల ఆమెకు వున్న



నమ్మకానికి లోలోపల ఎంతో పొంగిపోయింది మహిమ. తనకు, ఆమెకు మధ్య వున్న భేదం లీలగా తెలుస్తోంది.

పైకిలేచింది మహిమ వెళ్ళటానికి.

** ** **

లంచ్‌బ్రేక్.

ఓ గంటపైగా విరామం అందరికీ. నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ తలోమూల సర్దుకున్నారు భోజనాలకి, విశ్రాంతికి.

రచయితతో మాట్లాడుతున్నాడు యాచేంద్ర.

"సార్ మేడమ్ పిలుస్తున్నారు" యాచేంద్ర దగ్గరికి వచ్చి చెప్పాడు అసిస్టెంట్ డైరెక్టర్.

మహిమ వున్న ఎయిర్‌కండీషన్డ్ మేకప్‌రూంలోకి అడుగుపెట్టాడు యాచేంద్ర. అతను రావడంతో అంతవరకు అక్కడ వున్న టచప్ చేసే అమ్మాయి బయటికి వెళ్ళింది.

యాచేంద్ర, మహిమ ఇద్దరే మిగిలారు ఆ గదిలో. జాకెట్టు, లంగా మాత్రం ధరించి వుంది మహిమ. సాయంత్రంవేళ కొండలకు అడ్డుగా నిలిచిన నీలిమేఘంలా ఎదపై ఓ పల్చని టవల్ వేసుకుంది. ఆమె వెనుక పెద్ద అద్దం వుండటంవల్ల మెడ, వీపు కూడా కనిపిస్తున్నాయి.

"ఏం హిమా" అడిగాడు సిగరెట్ వెలిగించుకుంటూ యాచేంద్ర.

"ఉదయం నీ భార్యను చూశాను"

"ఊ" అన్నాడు పొగ వదులుతూ నవ్వి.


"ఆమె నాకన్నా అందంగా వుంటుందనుకున్నాను" నవ్వు దాచుకుంటూ అతని కళ్ళల్లోకి చూస్తూ అంది మహిమ.

"హిమా అందం చూసే కళ్ళనుబట్టి వుంటుంది."

"కాదనను కానీ నాకేం తక్కువ" కాస్త కోపం ఆ స్వరంలో.

"తక్కువ ఎక్కువల గురించి నేను మాట్లాడటంలేదు. అయినా హిమా నీకిదేం పిచ్చి" తేలిగ్గా అన్నాడు యాచేంద్ర.

"నీ పిచ్చి. నీకన్నీ ఇవ్వాలన్న పిచ్చి. ఎక్కడో మారుమూల ఏమీలేకుండా పడివున్న నన్ను తీర్చిదిద్ది ఇంతదాన్ని చేసినందుకు కృతజ్ఞతగా ఏమివ్వాలో అర్థంకాని పిచ్చి. నేను నేనుగా నీలో కలిసిపోవాలన్న పిచ్చి. ప్రతి వెధవ నా శరీరం కోరుకుంటూ వుంటే, నాకన్నీ ఇచ్చిన నువ్వు ఏమీ అడగటంలేదే అన్న పిచ్చి" ఆవేశంగా అంది



హైకూలు

పైడి కొండ వెంకటేశ్వరరావు.

1. దీపావళి వెలుగులు
ప్రతిబింబిస్తున్నాయి
పిల్లల ముఖాల్లో

2. సంవత్సరానికొక
చీకటి లేని అమావాస్య
దీపావళి

3. టపాసులు కాలుస్తున్నారు పిల్లలు
రాలుతున్న వెలుగులో
నా బాల్యపు స్మృతులు

4. పేదవాడి దీపావళి
సందెకానే అయిపోతోంది
మళ్ళీ ...మామూలు చీకటి.

5. దీపావళి అర్ధరాత్రి
ఆగి ఆగి వినిపిస్తున్నాయి
వింత వింత శబ్దాలూ.

మహిమ తట్టుకోలేనట్లు.

అది ఏ.సి. రూమ్ కావటంవల్ల ఆ మాటలు బయటికి వినిపించే అవకాశం లేదు. వినిపించినా ఆ సమయంలో ఆమె అది పట్టించుకునేది కాదేమో.

కొన్ని క్షణాలు ఏమీ మాట్లాడలేదు యాచేంద్ర. మరో సిగరెట్ వెలిగించుకుని గాఢంగా పీల్చాడు.

"హిమా నువ్వంటే నాకిష్టం. అదీ ఓ స్నేహితురాలిగా, ఓ మంచి ఆర్టిస్టుగా. ఇక జీవితాన్ని పంచుకున్న వ్యక్తిగా నాకు నా భార్యంటే చాలా ఇష్టం. చాలా ప్రేమ. నేను అమితంగా ప్రేమించేది నా భార్యా పిల్లల్ని. నా దృష్టిలో నా భార్య అందరికన్నా అందంగా వుంటుంది. ఆమె దగ్గర లభించే సుఖం, ఆనందం మరొకరి దగ్గర లభించదని నా నమ్మకం. నా భార్యకూ అంతే. నేనంటే అంతులేని నమ్మకం. దాన్ని ఏరోజూ పోగొట్టుకోకూడదని నా ప్రయత్నం. అసలు ప్రపంచంలో నా భార్యకన్నా అందమైనవారు లేరు అని మగవాడు, అదేవిధంగా స్త్రీ అనుకుంటే ప్రతి సంసారం స్వర్గం అవుతుంది. ఇద్దరి మధ్యా అనురాగం, పరస్పర నమ్మకం వుండాల. అది సడలిపోకుండా ఇద్దరూ కాపాడుకోవాలి" బరువుగా, నెమ్మదిగా చెప్పాడు యాచేంద్ర.

కళ్ళార్పడం కూడా మరచి అతనికేసి చూస్తుండిపోయింది మహిమ. అతను తాను ఊహించినదానికన్నా ఎత్తుకు ఎదిగిపోతున్నట్లు అనిపిస్తోంది. అతనే కావాలనిపిస్తోంది. లేచి సోఫాలో అతనిప్రక్కన వచ్చి కూర్చుంది.

"ఇంద్రా పోనీ ఒక్కరాత్రి నాతో గడుపు" ఆరాధనగా, ఆశగా అంది.

"సారీ హిమా నీకోసం నీమీద వున్న అభిమానంతో ఒప్పుకున్నా నాకు ఏ ఆనందమూ వుండదు, అలాగే నీకు కూడా."

"ఎందుకు" ఏడుపుతన్నుకువస్తుండగా అడిగింది.

"లక్షల మంది ప్రేక్షకులు దాదాపు నగ్నంగా చూసిన నీ శరీరంలో నాకు ఏ ప్రత్యేకతా అనిపించదు. కనీసం నిన్ను మనసారా ముద్దుపెట్టుకోలేను. ఈ పెదవుల్ని ఎందరు ఎంగిలి చేశారో అన్న ఆలోచన అన్ని కోరికలని చంపేస్తుంది. మనసు అంగీకరించనపుడు శరీరం సహకరించదు. ఇద్దరికీ ఏ ఆనందమూ వుండదు. శృంగార శిఖరాలు చూడటానికి ఇద్దరిమధ్యా అంతులేని అనురాగం, అంతులేని కోరిక వుండాలి" చాలా స్పష్టంగా నిదానంగా చెప్పాడు.

శిలలా కూర్చుండిపోయింది మహిమ. అతను ఎంత బలంగా కాదంటున్నాడో అంతకన్నా బలంగా అతనే కావాలనిపిస్తోంది ఆమెకు. అతనిలోని ప్రత్యేకత అర్థమైంది. అలాంటివాడు తనకు దక్కలేదే అన్న బాధ. అతను తన మిత్రుడన్న ఆనందం.

ఒకేసారి నవ్వూ, ఏడుపు మహిమలో.

"మహీ నా మాట విని ఓ మంచి మనిషిని పెళ్ళి చేసుకో. గడచినదాన్ని వదిలేసి భవిష్యత్తు జీవితాన్ని నిజాయితీగా గడుపు" ఆప్యాయంగా ఆమె భుజం తట్టి కదిలాడు యాచేంద్ర.

ఆ మరునాడే మహిమ తనకు వివాహం అయినట్లు ప్రకటించింది అందరికీ.

అయితే భర్త ఎవరనిగాని, అతని పేరుగాని ప్రకటించలేదు మహిమ.